# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 7.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 103 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


సోమవారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-00. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: చవితి ఉదయం 9-47 వరకు, తదుపరి పంచమి. నక్షత్రం: అనురాధ రాత్రి 2-26 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-37 నుంచి ఉదయం 9-06 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-27 నుంచి పగలు 1-14 వరకు. అమృతకాలం: పగలు 3-02 నుంచి సాయంత్రం 4-47 వరకు. లలితా పంచమి.


- వెయిటర్ ఉద్యోగానికి వేల మంది భారతీయులు
- చెన్నై ఎయిర్ షోలో విషాదం.. ఐదుగురు మృతి
- శబరిమల ప్రసాదంలో క్రిమి సంహారకాలు
- భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ స్వాధీనం
- పోలీసుల ద్వారా డిజిటల్ అరెస్టులంటూ ఉండవు

..లోపలి పేజీల్లో



నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..




## రైతులను నిండా ముంచి..

# దేశాన్నే వంచించి

### తెలంగాణకు ధోకా చేసినవ్.. భారత్‌ను మోసగిస్తున్నవ్!

### రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్‌కు హరీశ్ ఘాటు లేఖ

- రుణమాఫీ అమలు చేయకున్నా చేసినట్టు పోజులు కొట్టడం దుర్మార్గం
- కాంగ్రెస్ నిలువునా తప్పల చిట్టా.. రైతులపట్ల ఆ పార్టీది పచ్చిమోసం
- 2 లక్షల్లోపు మాఫీయే శుద్ధ అబద్ధం.. ఇకనైనా మాట నిలబెట్టుకోండి
- సీఎంకు హరీశ్ బహిరంగ లేఖ.. రుణమాఫీపై ఆధారాలతో నిలదీత



*డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని ఓటర్లను మోసం చేసినవ్*

పంద్రాగస్టున చేస్తానని ప్రజలను మోసగించినవ్

*31 రకాల కొర్రీలతో మాఫీ కాకుండా రైతుల్ని మోసం చేసినవ్*

మాఫీ కాకుండానే అపోయిందని తెలంగాణను మోసగించినవ్

*అబద్ధాలతో ఇప్పుడు దేశాన్నే మోసం చేస్తున్నవ్...*

-సీఎంకు లేఖలో హరీశ్

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ):'రుణమాఫీపై తెలంగాణలో చేసిన మోసాన్ని దేశమంతా చేయాలని కాంగ్రెస్ సిద్ధపడుతున్నది.. రుణమాఫీ అమలు చేయకున్నా చేసినట్టు పోజులు కొట్టుకోవడం దుర్మార్గం' అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ పార్టీ దేశాన్నే తప్పుదారి పట్టిస్తున్నదని ఆయన ఆధారాలతో సహా వెల్లడించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం ఆయన బహిరంగ లేఖ రాశారు. రుణమాఫీ అమలుపై ప్రజలను రేవంత్‌రెడ్డి తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డొల్లతనాన్ని, మోసపూరిత వైఖరిని దేశమంతా గుర్తించాలని కోరారు. రాష్ట్ర › 5వ పేజీలో

## రుణమాఫీ సగమే!

- స్పష్టం చేసిన ఎస్‌బీఐ గణాంకాలు
- ఆర్టీఐ కింద సమాచారం కోరిన హరీశ్
- లీడ్ బ్యాంక్ లిఖితపూర్వక జవాబు › 5



| | రైతులు | మాఫీ అయినవారు |
|---|---|---|
| లక్ష లోపు రుణాలు | 5,74,137 | 2,99,445 |
| లక్ష -లక్షన్నర మధ్య | 2,62,341 | 1,30,915 |
| 1.5- 2 లక్షల మధ్య | 1,65,607 | 65,321 |
| 2 లక్షలు, ఆ పైన | 89,373 | సమాచారం లేదు |



## మాఫీ గోల్ మాల్..

# సీఎం సెల్ఫ్‌గోల్

### రైతులకు రుణమాఫీ పూర్తికాలేదని చెప్పకనే చెప్పిన రేవంత్‌రెడ్డి

- ప్రధాని మోదీ విమర్శలకు లేఖ ద్వారా కౌంటర్ ఇవ్వబోయి వాస్తవాల వెల్లడి
- 17,869 కోట్లే మాఫీ చేసినట్టు ఒప్పుకోలు
- దేవుళ్లపై ఒట్టేసి.. చేసింది అరకొర మాత్రమే
- 31 వేల కోట్లు మాఫీ చేసినట్టు పంద్రాగస్టు రోజున సీఎం చెప్పింది తప్పేనని తేటతెల్లం

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకొంటూ వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఇప్పుడు అసలు నిజాన్ని బయటపెట్టారు. రుణమాఫీ పూర్తి చేయలేదని పరోక్షంగా ఒప్పుకొన్నారు. మహారాష్ట్రలో నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ 'తెలంగాణలో రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చినా రైతులు రుణమాఫీ › 5వ పేజీలో

## 2 లక్షల్లోపు మాఫీ అయిపోయింది

- 17,869 కోట్లతో రుణమాఫీ చేశాం
- 22.22 లక్షల మందికి లబ్ధి కలిగింది
- 2 లక్షల పైన రుణాలు మాఫీ చేస్తున్నం
- సత్యదూరంగా ఉన్న మీ ప్రకటనతో నాకు బాధ, ఆశ్చర్యం కలిగింది
- ప్రధానికి రాసిన లేఖలో సీఎం రేవంత్



హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తేతెలంగాణ) : 'మేము అధికారం చేపట్టిన మొదటి ఏడాదిలోనే తెలంగాణలో 22,22, 067 మంది రైతులకు రూ.17, 869.22 కోట్ల మేర రుణమాఫీ చేశాం' అంటూ ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. 'తెలంగాణలో రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ › 5వ పేజీలో




## మరో కౌలు రైతు ఆత్మహత్య

దిగుబడులు రాక, అప్పులు తీర్చలేక.. › 11

భూపాలపల్లి జిల్లాలో రైతు బలవన్మరణం

## 9న కొత్త టీచర్లకు నియామకపత్రాలు


నేడు జిల్లా కలెక్టర్లకు ఎంపిక జాబితాలు › 11



› ll

## 12 రకాల క్యాన్సర్లను గుర్తించే రక్త పరీక్ష

బ్రిటన్‌లో అందుబాటులోకి



## రణరంగంగా పశ్చిమాసియా

- ఇజ్రాయెల్-హమాస్ మధ్య పోరుకు ఏడాది పూర్తి › ll
- గాజాలో దారుణ పరిస్థితులు
- వేలాది మంది మృత్యువాత
- ఇరాన్, హెజ్బొల్లా జోక్యంతో పెరిగిన ఉద్రిక్తత

## దసరా తర్వాత సిద్ధరామయ్య రాజీనామా! › ll



# రివర్ ఫ్రంట్స్.. సీన్ రివర్స్

### లక్షన్నర కోట్లు 'మూసీ'పాలేనా?.. దేశంలోని ప్రధాన రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులన్నీ అతిపెద్ద వైఫల్యాలే

- 'నమామి గంగే' మొదలు చంబల్ వరకూ అన్నిటిదీ అదే పరిస్థితి
- శాస్త్రీయత, ప్రణాళిక లేక ప్రాజెక్టులు ఫ్లాప్.. వేలకోట్లు నీటిపాలు
- శాస్త్రీయ సర్వే, సీవరేజ్ ట్రీట్మెంట్ లేకుండా మూసీపై ముందుకు
- పేద, బడుగువర్గాల ఇండ్లను కూల్చేయడంపైనే సర్కార్ ఆసక్తి › 10

*లక్షన్నర కోట్లు!.. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఒక రివర్‌ఫ్రంట్‌కు ఈ స్థాయిలో బడ్జెట్‌ను ఏ దేశమూ ఇంతవరకు ప్రకటించలేదు. కానీ, మూసీ రివర్‌ఫ్రంట్ కోసం రేవంత్ సర్కార్ సిద్ధపడుతున్నది. చేదునిజం ఏమిటంటే.. దేశంలో చేపట్టిన రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులన్నీ అతిపెద్ద వైఫల్యాలుగా మిగిలిపోయాయి. లక్షన్నర కోట్లు అంటే రాష్ట్ర బడ్జెట్‌లో సగం.. ఇప్పుడు ఆ నిధులను కాంగ్రెస్ సర్కారు నీటిపాలు చేయబోతున్నదా?*

# అబద్ధాల రంగనాథ్

### హైడ్రా ది పూటకో పరిధి.. రోజుకో వైఖరి



- ఆది నుంచీ రెండు నాల్కల ధోరణిని ప్రదర్శిస్తున్న కమిషనర్
- మీడియా ముందు అసత్యాలు.. అలవోకగా నాలుక మడత
- మూసీ పరిధి తమది కాదని చెప్పడంపైనా అనుమానాలు
- 111 జీవోపై రోజుల వ్యవధిలోనే మారిన రంగనాథ్ స్టాండ్
- ఖానాపూర్‌లోనూ కూల్చివేతలు.. జన్వాడపై విరుద్ధ వ్యాఖ్యలు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): రాజకీయ నాయకులు అబద్ధాలాడుతుంటారని, వ్యాపారవేత్తలు నాలుక మడతవేస్తుంటారని జనబాహుళ్యంలో ఓ నమ్మకం ఏర్పడింది. ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా ఓ ఐపీఎస్ నోటి నుంచి అబద్ధాలు వెలువడటం పరిశీలకులను విస్మయపరుస్తున్నది. హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)కి కమిషనర్.. ప్రభుత్వం-ప్రజలకు మధ్య వారధిలా ఉండాల్సిన అధికారి ఏవీ రంగనాథ్ అబద్ధాలు ఆడటం ఎంతవరకు సమంజసం?! ఆయన అలవోకగా అబద్ధాలు ఆడుతూ.. పూటకో పరిధి వర్ణిస్తూ.. రోజుకో వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇవేవో గాలిలో చేసే ఆరోపణలు కావు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 19న హైడ్రాను ఏర్పాటు చేస్తూ అధికారికంగా జీవో జారీ చేయడానికి ఒకరోజు ముందే రంగనాథ్ వేసిన తప్పటడుగుపై ఇంతవరకు › 2వ పేజీలో


## హైడ్రా వర్సెస్ జీహెచ్‌ఎంసీ

- హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి మధ్య ఆధిపత్య పోరు
- హైడ్రా తీరుపై బల్దియా ఉద్యోగుల మండిపాటు.. వెనక్కి రాని కార్పొరేషన్ అధికారులు
- చర్యలకు సిద్ధమైన గ్రేటర్ కమిషనర్.. జీతాలు ఆపాలంటూ ఫైనాన్స్ విభాగానికి లేఖ › 2

### రాయలసీమ ఎత్తిపోతలతో భారీ జలదోపిడీ

# రోజుకు 3 టీఎంసీలు!

- ఏకంగా 12 సొరంగాలతో పంప్‌హౌస్
- కృష్ణానదిలో 18 కిలోమీటర్ల కాలువ
- మొత్తం 111 టీఎంసీల తరలింపే లక్ష్యం
- రాష్ట్ర జలవనరుల నిపుణుల ఆందోళన
- జలదోపిడీపై ప్రభుత్వం మౌనం వీడాలి
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ డిమాండ్



*శ్రీశైలం ఎడారి కాబోతున్నది. ఏపీ కుట్రలకు తోడు తెలంగాణ సర్కారు మౌనం వల్ల శ్రీశైలంలో చుక్కనీరు నిలిచే పరిస్థితి కనిపించడం లేదు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తున్నది.*

*ఏకంగా రోజుకు మూడు టీఎంసీలు ఎత్తిపోసేలా భారీ నిర్మాణం చేపడుతున్నారు. ఇదే గనుక జరిగితే తెలంగాణలో కృష్ణమ్మ పరవళ్లు చరిత్రలో చదువుకునే ఓ పాఠంగా మాత్రమే మిగులుతాయి.* › 8

## లిఫ్ట్ పనులు నిజమే

- ఎంవోఈఎఫ్ జాయింట్ కమిటీ ఒప్పుకోలు
- ఎట్టకేలకు గ్రీన్ ట్రిబ్యునల్‌కు నివేదిక › 8
- అయినా దృష్టిసారించని కాంగ్రెస్ సర్కారు
- లేఖలే తప్ప కేంద్రంపై ఒత్తిడి తేని ప్రభుత్వం

## పాలసీయే లేదు.. కొనుగోళ్లు ఎట్ల?

- మిల్లర్లతో ఖరారు కాని ఒప్పందం
- ధాన్యం దించేది లేదంటున్న మిల్లర్లు
- సన్నాల అవుట్‌టర్న్ తేల్చాలని పట్టు
- మొదటి వారంలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తామన్న మంత్రి ఉత్తమ్
- ఇప్పటివరకు ఒక్క కేంద్రమైనా ఏర్పాటు చేయని కాంగ్రెస్ సర్కార్

హైదరాబాద్, అక్టోబర్ 6(నమస్తే తెలంగాణ): యాసంగి మాదిరిగానే ఈ సీజన్‌లోనూ ధాన్యం కొనుగోళ్లలో గందరగోళం, రైతులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లలో పౌరసరఫరాల సంస్థ విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన కీలక అంశాలను పరిష్కరించకుండానే ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం హడావుడి చేస్తున్నది. ధాన్యం కొనుగోలు నియమ నిబంధనలపై ఇప్పటివరకూ పాలసీని సిద్ధం చేయలేదు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని దించుకునే మిల్లర్లతోనూ › 11వ పేజీలో



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని చౌరస్తాలో సింగరేణి కార్మికుల దీక్షా శిబిరాన్ని తొలగిస్తున్న పోలీసులు

# బీఆర్‌ఎస్ దీక్షపై పోలీస్ జులుం

### సింగరేణి వాస్తవ లాభాల్లో వాటా కోసం గోదావరి ఖని చౌరస్తాలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ దీక్ష

### అడ్డుకున్న పోలీసులు.. టెంట్ పీకేసి దౌర్జన్యం.. టీబీజీకేఎస్ కార్యాలయంలో దీక్ష కొనసాగింపు

గోదావరిఖని, అక్టోబర్ 6: సింగరేణి కార్మికులకు వాస్తవ లాభాల్లో 33 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని చౌరస్తాలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన దీక్షను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ నాయకులు తీవ్రంగా ప్రతిఘటించారు. టెంటు వేయకుండా అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. టీబీజీకేఎస్, బీఆర్‌ఎస్ శ్రేణులు ఎండలోనే బైఠాయించి, నల్ల కండువాలు కప్పుకొని ప్రభుత్వ › 5వ పేజీలో